GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 5 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## ప్రజారోగ్యంపై సుంకిరెడ్డి దృష్టి

- మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలు
- రేపు మెడిగడ్డలో ప్రారంభం కానున్న మొబైల్ హెల్త్ క్యాంప్
- ఆరోగ్యవంతమైన కల్వకుర్తి లక్ష్యంగా కార్యాచరణ
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

2లో

## మునుగోడు చెరువు భూమి కబ్జా చేసిన వారికి నోటీసులు జారీ చేయాలి



2లో

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలి
- మునుగోడు పెద్ద చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- చెరువు హద్దులు నాటాలి అక్రమిస్తే చర్యలు తప్పవు



## మూడు గంటల వర్షం..
# 6 గంటల నరకం

- కి.మీ. ప్రయాణానికి గంట సమయం
- ప్రతీ జంక్షన్‌లో ట్రాఫిక్‌జామ్..
- గంటల తరబడి వరద నీటిలోనే వాహనాలు
- వరద నివారించడంలో బల్దియా, హైడ్రా విఫలం
- ట్రాఫిక్ క్లియరెన్స్‌లో పోలీసుల నిస్సహాయత

## ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్.. అక్కను ప్రేమించాడు.. చెల్లెలు కావాలన్నాడు

మేడ్చల్, మే 16: ప్రేమ పేరుతో చాలా మంది ఆడపిల్లలు మోసపోతూనే ఉన్నారు. సోషల్ మీడియాలో పరిచయాలు ప్రేమకు దారి తీస్తున్నాయి. కానీ ఆ ప్రేమ ఎంతో కాలం నిలబడని పరిస్థితి. ప్రేమిస్తున్నానంటూ యువతులను మోసం చేస్తున్నారు. అంతేకాకుండా వారితో అత్యంత సన్నిహితంగా దిగిన ఫోటోలు, వీడియోలతో బ్లాక్ మెయిల్‌కు కూడా పాల్పడుతున్నారు. ఈ ఊబిలో నుంచి బయటపడే మార్గం లేక కొందరు యువతులు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఘట్‌కేసర్‌లో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. మైనర్‌ను ట్రాప్ చేసిన ఓ యువకుడు.. ఆమెను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి భారీగా బంగారం వసూలు చేశాడు. ఇంతటితో ఆగకుండా అతడు చేసిన మరో పనితో ఆ మైనర్ బలవన్మరణానికి యత్నించింది. ఇంతకీ ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం. ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రేమ పేరుతో మైనర్‌ను ఓ యువకుడు ట్రాప్ చేశాడు. అతడి వేధింపులు తాళలేక బాధితురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఔషాపూర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. అవినాష్ రెడ్డి అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ మైనర్‌తో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమకు దారి తీసింది. ఈ క్రమంలో ఇద్దరు కలుసుకుని ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. ఆ తరువాత అవినాష్ రెడ్డి అసలు రూపం బయటపడింది. అక్కతో ప్రేమాయణం నడిపిన అతడి కన్ను చెల్లెలిపై పడింది. తనతో దిగిన ఫోటోలు, వీడియోలు చూపించి ప్రియురాలిని బెదిరించాడు. ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని వస్తే ఫోటోలు, వీడియోలు డిలీట్ చేస్తానని నమ్మబలికాడు.

# మూడు గంటల వర్షం.. 6 గంటల నరకం




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గ్రేటర్‌ను భారీ వర్షం అతలాకుతలం చేసింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత మొదలైన వాన..రాత్రి వరకు పడుతూనే ఉంది. భారీ వర్షానికి నగర ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. వరద ముప్పు నివారించడంలో బల్దియా, హైడ్రా.. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో పోలీసులు పూర్తిగా విఫలమవ్వడంతో నగరవాసులు నరకయాతన అనుభవించారు. యూసుఫ్‌గూడ, ఖైరతాబాద్, బంజారాహిల్స్, అబిడ్స్ తదితర ప్రాంతాలు నీటమునిగాయి. రహదారులపై వరదనీరు పొంగిపొర్లి రోడ్లన్నీ చెరువుల్లా మారాయి. ఎటుచూసినా రోడ్డుపై వరదనీరు ఉండడంతో ప్రధాన జంక్షన్ల వద్ద గంటలకొద్దీ ట్రాఫిక్ క్లియర్ కాలేదు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కనుచూపుమేరలో ఉన్న వాహనాలు, భవనాలు కనిపించనంతగా వర్షం కురవడంతో చాలాచోట్ల నాలాలు పొంగి ప్రవహించాయి. వాహనాలు ఎటువైపు వెళ్లలేక, ఆగకుండా వర్షం కురుస్తూ ట్రాఫిక్ క్లియరెన్స్ విషయంలో పోలీసులు నిస్సహాయంగా ఉండడంతో కొన్ని ప్రాంతాల్లో ఒక కిలోమీటర్ ప్రయాణానికి గంటలకొద్దీ సమయం పట్టింది. ప్రధాన రహదారులు వర్షపు నీటితో మునిగి ట్రాఫిక్ గంటల తరబడి స్తంభించడంతో వాహనదారులకు చుక్కలు కనిపించాయి. గ్రేటర్‌లో దాదాపుగా ప్రధాన జంక్షన్లలో వాహనాలు బారులు తీరి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోవడంతో ఒక్క కిలోమీటర్ ప్రయాణానికి సాయంత్రం నాలుగుగంటలకు ఖైరతాబాద్ జంక్షన్ నుంచి గంట సమయం పడితే ఆరు గంటలకు ఏషియన్ హాస్పిటల్, అగ్రాసేన్ చౌక్, బీఆర్ఎస్ భవన్ నుంచి కేబీఆర్ జంక్షన్ వరకు సుమారుగా గంట పట్టినట్లు వాహనదారులు పేర్కొన్నారు. ముఖ్యంగా సాయంత్రం విద్యాసంస్థలు వదిలిపెట్టే సమయం, కార్యాలయాల్లో పనులు ముగించుకుని ఇంటికి తిరిగివెళ్లే సమయంలో వర్షం కురియడంతో అడుగడుగునా విద్యాసంస్థల బస్సులు, కార్లు, ఆటోలతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. ఒకవైపు వర్షం, మరోవైపు ట్రాఫిక్‌జామ్‌తో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు వర్షం నుంచి తప్పించుకోవడానికి ఎక్కడ ఆగాలో తెలియక, అందుబాటులో ఉన్న ఫ్లైఓవర్లు, మెట్రో బ్రిడ్జ్, దుకాణాల షెడ్ల కింద తలదాచుకున్నారు. కొన్నిచోట్ల నాలుగు లేన్ల రోడ్డులో వెళ్లాల్సిన వాహనాలు ఒకటి, రెండులేన్లలోనే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాప్రా, ఆర్పీరోడ్, ఎస్పీరోడ్, పాట్నీ క్రాస్‌రోడ్స్, బేగంబజార్, కోఠి, సుల్తాన్‌బజార్, అబిడ్స్, లిబర్టీ, బషీర్‌బాగ్, నాంపల్లి, హిమయత్‌నగర్, నారాయణగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట వంటి ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయి నగరవాసులు నరకయాతన అనుభవించారు. ఐమాక్స్, ఖైరతాబాద్ బ్రిడ్జ్ నుంచి పంజాగుట్ట వరకు ట్రాఫిక్ నిలిచిపోవడంతో పాటు భారీగా వర్షం కురుస్తుండడంతో వాహనదారుల ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. నగరంలో కురిసిన భారీ వర్షంతో నగరవాసులు నరకం చూశారు. గమ్యస్థానాలకు చేరుకోవడానికి నానా అవస్థలు పడ్డారు. ఓ వైపు బస్సులు సమయానికి రాక.. క్యాబ్‌లు బుక్ చేసుకున్న వారికి చుక్కలు కనిపించాయి. ఓలా, ర్యాపిడో, ఉబర్ ఫేర్ ధరలు భగ్గుమన్నాయి. మూడు కిలో మీటర్ల దూరానికి రూ.250కి పైగా చార్జీలు చూపించాయి. మరికొన్ని యాప్‌ల్లో రైడ్ బుక్ అవ్వడానికి చాలా సమయం పట్టింది. అదనంగా డ్రైవర్‌కు డబ్బులు జత చేసి..సెలెక్ట్ చేస్తే ట్రిప్ ఓకే అయిందని స్రవంతి అనే ప్రయాణికురాలు తెలిపింది. డబ్బులు అదనంగా యాడ్ చేయకపోతే ట్రిప్పు ఓకే కాకుండా తీవ్ర ఆలస్యమవుతుందని వివరించింది. రూ.50 ఉండే ట్రిప్ రూ.200 వరకు చూపెట్టిందంటూ చెప్పింది. ఆటోలు, క్యాబ్‌లు వర్షాన్ని క్యాష్ చేసుకుని ప్రయాణికులపై భారం మోపాయి.



# మునుగోడు చెరువు భూమి కబ్జా చేసిన వారికి నోటీసులు జారీ చేయాలి

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..395 ఎకరాలు వున్న మునుగోడు పెద్ద చెరువు ఆక్రమణకు గురైందని తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులతో,మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు..రెవెన్యూ మ్యాప్ ను పరిశీలించి ,రికార్డుల ప్రకారం చేపట్టాల్సిన పనులను అధికారులకు సూచించారు..చెరువు భూమిని మొత్తం సర్వే చేసి,కబ్జా చేసిన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు..చెరువు హద్దులు వెంటనే నాటాలని సూచించారు..చెరువు భూమి కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు..చెరువు భూమి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు..ఇంచార్జీ తహశీల్దార్ నరేష్,ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్, నీటి పారుదల శాఖ డీ ఈ ప్రేమ్ కుమార్, సర్వేర్ నాగేశ్వరావు,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, మాజీ సర్పంచులు మిరియాల వెంకటేశ్వర్లు, జక్కలి శ్రీను, పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు ,పందుల భాస్కర్, జిట్టగొని సైదులు పాల్గొన్నారు..

# మేడ్చల్‌లో పేలిన వంట గ్యాస్ సిలిండర్

మేడ్చల్, ఆగస్టు 4 : మేడ్చల్ పట్టణంలో వంట గ్యాస్ సిలిండర్ పేలడంతో భవనం కూలిపోయి, మూడు దుకాణాలు ధ్వంసమయ్యాయి. ఎగిరి పడిన భవన శకలాలు తగిలి, రోడ్డుపై నడుచుకుంటున్న వెళ్తున్న వ్యక్తి తీవ్ర గాయపడి మృతి చెందగా, ఇంట్లో ఉన్న వృద్ధురాలు, మొబైల్ దుకాణం నిర్వాహకుడికి గాయా లయ్యాయి. ఈ ఘటన మేడ్చల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డు కూడలికి సమీపంలో సోమవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం%ొ%మేడ్చల్ పట్టణంలోని మార్కెట్ కూడలికి సమీపంలో జాతీయ రహదారి–మార్కెట్ రోడ్డు పక్కన పట్టణానికి చెందిన శ్రీరాములు గౌడ్‌కు భవనం ఉంది. పాతకాలం నాటి భవనంలో రోడ్డు వైపుకు రెండు పూల దుకాణాలు, ఒక మొబైల్ దుకాణం ఉంది. ఆ వెనకాల ఉన్న నివాస గృహంలో శ్రీరాములు గౌడ్ చెల్లెలు తిరుపతమ్మ(55) నివాసం ఉంటుంది. సోమవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ భారీ శబ్ధంతో పేలింది. ఆ శబ్ధానికి ఆ భవనంలో ఉన్న మూడు దుకాణాలు ధ్వంసం కావడంతో భవన శిఖరాలు చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎగిరి పడ్డాయి. అదే సమయంలో రోడ్డు మీద నడుచుకుంటున్న వెళ్తున్న గుర్తు తెలియని(40) వ్యక్తికి భవన శకలాలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే చికిత్స నిమిత్తం తరలిస్తుండగానే మృతి చెందాడు. కాగా భవన శకలాల్లో కూరుకుపోయిన తిరుపతమ్మకు ఒళ్లు కాలిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెతో పాటు భవనం పక్కన ఉన్న స్టేషనరీ దుకాణంలో పని చేసే రఫిక్(23) కూలిపోయిన గోడ శకలాలు చేయి పడటంతో చేయి విరిగిపోయింది. అలాగే మొబైల్ దుకాణంలో పని చేసే దినేశ్(25)కు గాయాలయ్యాయి. సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదాల వివరాలపై ఆరా తీశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.

# ఒక వైపుకు వంగిన స్తంభం... పొంచి ఉన్న ప్రమాదం

- అటువైపు కన్నెత్తి కూడా చూడని విద్యుత్ అధికారులు
- స్తంభం, ప్రజల యొక్క మనోవేదన
- ఇప్పటికైనా స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే..!

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి: :** నల్గొండ జిల్లా వేములపల్లి మండలము ఆమనగల్లు గ్రామంలోనీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవస్థానమునకు వెళ్లే రోడ్డు పక్కననే నేను ఉన్నాను. నా పేరు విద్యుత్ పోల్ అంటారు. నేను గత కొంతకాలంగా పక్కకు ఒరిగి పోయాను,నన్ను ఎవరైనా కాపాడుతారని చూస్తూ ఉన్నాను. ఎందుకంటే ఇప్పుడు అసలే వర్షాకాలం, వర్షానికి భూమి తడిసి నేను భూమిపై పడిపోయే ప్రమాదం ఎక్కువగా ఉన్నది, అదే కనుక జరిగితే అటుగా వెళ్లే భక్తులు కానీ రైతులు గాని ఇంక మూగ జీవాలు నన్ను గమనించక నన్ను తగిలితే ప్రాణ నష్టాలు జరిగే అవకాశం లేకపోలేదు.. నేను ఇంత ప్రమాదకరంగా కనిపిస్తున్నప్పటికీ కూడా నన్ను ఇటు విద్యుత్ అధికారులు గానీ అటు కాంట్రాక్ట్ సిబ్బంది కానీ నన్ను మరచి పోయారు. నావల్ల ఇంత ప్రమాదం ఉన్నప్పటికీ కూడా విద్యుత్ అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు, నా నుండి ప్రజలకు, రైతులకు, ఎంతగా ఉపయోగం ఉంటుందో నేను ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఐన కూడా ఇంతవరకు నన్ను ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. సోమవారం ఇటుగా వెళ్తున్న ఓ వ్యక్తి నన్ను గమనించి తన చారవాణిలో చిత్రీకరించి గ్రామానికి సంబంధించిన సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులో పెట్టడం జరిగింది. అది చూసిన క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అంజి నన్ను నా బాధను చూసినాడు కాబట్టి నాకు మరమత్తులు చెపిస్తాడనే నమ్మకం నాకు కలిగింది. దీంతో ఆ స్తంభాన్ని, ఆ స్తంభం నుండి ప్రజల ప్రాణాలను, మూగజీవుల ప్రాణాలను కాపాడాలని ఆ విలేఖరి ప్రయత్నంగా ఈ వార్తను పొందుపరచడం జరిగింది. ఇప్పటి కైనా విద్యుత్ మరియు కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి నాకు అనగా విద్యుత్ పోల్‌కు మరమత్తులు చేయించి నన్ను యదావిధిగా వుండే విధంగా చేయండి, ప్రజల ప్రాణాలను రక్షించండి అని విద్యుత్



అధికారులను కోరుతున్నాను... చారవాణిలో చిత్రీకరించి గ్రామానికి సంబంధించిన సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులో పెట్టడం జరిగింది. అది చూసిన క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అంజి వెంటనే నా దగ్గరికి వచ్చి నన్ను నా బాధను చూసినాడు కాబట్టి నాకు మరమత్తులు చెపిస్తాడనే నమ్మకం నాకు కలిగింది. దీంతో ఆ స్తంభాన్ని, ఆ స్తంభం నుండి ప్రజల ప్రాణాలను, మూగజీవుల ప్రాణాలను కాపాడాలని ఆ విలేఖరి ప్రయత్నంగా ఈ వార్తను పొందుపరచడం జరిగింది. ఇప్పటి కైనా విద్యుత్ మరియు కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి నాకు అనగా విద్యుత్ పోల్‌కు మరమత్తులు చేయించి నన్ను యదావిధిగా వుండే విధంగా చేయండి, ప్రజల ప్రాణాలను రక్షించండి అని విద్యుత్ అధికారులను కోరుతున్నాను...

## అధైర్య పడొద్దు అండగా ఉంటా

**మానవత్వానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల సర్వేల్ గ్రామానికి చెందిన సిలివెరు లింగస్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబానికి అండగా నిలిచి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి పిల్లలను గురుకుల పాఠశాలలో చదివించే బాధ్యత స్వయాన తానే తీసుకుంటానని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాను అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణ రెడ్డి. పదవులతో పని లేదు ప్రజా క్షేత్రంలో ఉండుకుంటు ప్రజలకు అన్ని విధాలుగా సేవ చెయ్యడమే తన అంతిమ లక్ష్యం అని సూచించారు దానితో పాటు ప్రభుత్వం నుండి మృతి చెందిన కుటుంబానికి వర్తించే పథకాలు అమలు పరిచే విధంగా ప్రయత్నం చేస్తాను అని అన్నారు. కార్యక్రమంలో శ్రీరామోజు హరికుమార్, చలమల్ల యువసేన అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం బోయ నరసింహ, ఎల్లంకి నరేష్ గౌడ్,పగిళ్ల శ్రీను, సికలమెట్ల అనిల్, కాట%శీ% శ్రీశైలం యాదవ్, చర్ల కృష్ణ ,సిలువేరు నవీన్, సిలువేరు శివ, సిలివేరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు






## పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదుల పరిశీలన.

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్)::** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేలో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తున్నామని ఎస్పి తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులు, మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి, ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని అన్నారు.



## వేములపల్లి వెలుగు శాఖ ఏపిఎం గా ఎరుకల జానకి బాధ్యతల స్వీకరణ

**సంక్షేమ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందేలా కృషి చేస్తాను**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, (వేములపల్లి):** నల్గొండ జిల్లా వేములపల్లి మండల వెలుగు శాఖ నూతన అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం)గా ఎరుకల జానకి బాధ్యతలు స్వీకరించారు. డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీలో (డి ఆర్ డి ఎ) ఏపిఎంగా విధులు నిర్వర్తిస్తున్న ఆమెను బదిలీపై వేములపల్లి మండలానికి నియమించారు. వేములపల్లి మండలంలో ఏపిఎంగా పని చేసిన నిజాముద్దీన్ ను మిర్యాలగూడకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జానకి మాట్లాడుతూ "ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వేగంగా, పారదర్శకంగా అందేలా కృషి చేస్తాను" అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమానికి మండల సమైక్య అధ్యక్షురాలు కొంచెం నాగమణి, సీసీలు గోపీనాథ్ ,రమణయ్య, సురేందర్ రెడ్డి, ఎంఎస్ అకౌంటెంట్ ఆపరేటర్ లు శుభాకాంక్షలు తెలిపినారు...

## పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందజేస్తామని అన్నారు. హనుమన్ నగర్ వార్డుకు చెందిన అర్హులు అయిన 15 మందికి ఇందిరమ్మ ఇళ్లు ప్రొసిడింగ్ పేపర్లను నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ చేతులమీదుగా అందజేశారు కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## వరద నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ సునీత రాము యాదవ్**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని చిన్మయి మార్గం లో వర్షపు నీటి ప్రవాహం వెళ్లడానికి ఏర్పాటుచేసిన వెంట్ చిన్నగా ఉండడం వల్ల వర్షం కురిసినప్పుడల్లా వరద నీటి ప్రవాహం సజావుగా ప్రవహించక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మల్కాజ్గిరి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిసి జకియాసుల్తానా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెంట్ వెడల్పు పెంచడానికి అడ్డుగా ఉన్న రెండు ఇండ్లను మార్కింగ్ చేశారని వారికి నష్టపరిహారం చెల్లించి వెంట్ వెడల్పు పెంచి మురుగునీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని డివిజన్ పరిధిలో నెలకొన్న వరద నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, ఈఈ లక్ష్మణ్, టి పి ఎస్ సంగీత, డి ఈ లౌక్య నాయకులు మేకల రామ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పణంగా పెట్టి వాగు దాటుతున్న జనం

**లాలాపేట వాగును సందర్శించిన బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:** ఉమ్మడి కొందుర్గు మండలంలో కురిసిన భారీ వర్షానికి లాలాపేట వాగు ఉప్పొంగి చేన్ల పనులకు వెళ్లిన రైతులు, వివిధ పనులపై ఊరు దాటి వెళ్లిన ప్రజలు ఇళ్లకు చేరుకోవడానికి ఇబ్బందిగా మారినటువంటి పరిస్థితి లాలాపేట, ఉమ్మెంతాల్ గ్రామాల మధ్య ఉన్నటువంటి వాగు వద్ద నెలకొందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ఆకస్మికంగా వాగు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన అక్కడున్న రైతులు వాహనదారులతో మాట్లాడి వాగు ఉధృతి తగ్గిన తర్వాతనే వాగు దాటాలని వారికి సూచించారు. కొందరు రైతులు సాహసం చేస్తూ ప్రాణాలు పణంగా పెట్టి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు దాటడానికి ప్రయత్నిస్తున్న వారిని దయచేసి అలాంటి సాహసాలకు పూనుకోరాదని వారికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లాలాపేట, ఉమ్మెంతాల్ ప్రజల చిరకాల కోరిక బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వారితో పాటు కొందుర్గు మండల ఉపాధ్యక్షులు వడ్ల చంద్రశేఖర్ చారి, వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి, భూపాల్ రెడ్డి, అంజయ్య తదితరులు ఉన్నారు.



# ప్రజారోగ్యంపై సుంకిరెడ్డి దృష్టి







**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** విద్య, వైద్యం, ఉపాధి కల్పనే లక్ష్యంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నాయకత్వంలో దూసుకుపోతున్న ఐక్యత ఫౌండేషన్ తమ లక్ష్యాల కనుగుణంగా నియోజకవర్గంలో పనిచేస్తోంది. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట ఫౌండేషన్ తరపున విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వస్తోంది. అదే విధంగా పేదరికంతో ఉన్నత విద్యకు దూరం అవుతున్న విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి అన్ని రకాలుగా సహకరిస్తూ విద్యార్థులు పేదరికంతో ఉన్నత విద్యకు దూరం కాకూడదు అనే లక్ష్యంతో ఆర్థిక సహాయాలు అందజేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. ఉపాధి పరంగా చూస్తే ప్రముఖ ఫాక్స్ కాన్ కంపెనీ లో కల్వకుర్తి నియోజకవర్గ నిరుద్యోగులకు ఉపాధి కల్పించి దాదాపు 200 మంది నిత్యం కల్వకుర్తి నుంచి తుక్కుగూడ వద్ద ఉన్న కంపెనీకి కంపెనీ బస్సుల్లో వెళ్లి ఉపాధి పొందుతున్నారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, కల్వకుర్తి, ఆమనగల్లు మండలాల్లో చెన్నై కు చెందిన శంకర నేత్రాలయ వారి సహకారంతో ఐ క్యాంపులు నిర్వహించి వేల మందికి కంటి చూపును ప్రసాదించిన మహనీయుడు రాఘవేందర్ రెడ్డి అని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో గ్రామ, గ్రామాన ఏర్పాటు చేయనున్న మొబైల్ హెల్త్ క్యాంప్ లను ఉద్దేశించి వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఆరోగ్యవంతమైన కల్వకుర్తి లక్ష్యంగా వన్ మెడి హబ్ సంస్థ.. ఐక్యత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీన బుధవారం ఆమనగల్లు మండలం మేడిగడ్డలో మొబైల్ హెల్త్ క్యాంపు సేవలు ప్రారంభమవుతాయని చెప్పారు.

**సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్లినిక్ ముఖ్య ఉద్దేశ్యాలు**

ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ఉచిత ప్రాథమిక వైద్యసేవలను అందించడం. పెద్ద పెద్ద వ్యాధులను ముందుగా గుర్తించి, వాటిని అడ్డుకునే సూచనలు సలహాలు, ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఆరోగ్యం పై అవగాహన కల్పించి, వారిని చైతన్య పరచడం. ఆధునాతన టెక్నాలజీతో రూపొందించిన వన్ మెడి హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంటలో 150 పైగా వైద్య పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ అని, ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారుమూల గ్రామ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. ముఖ్యంగా లివర్ కు సంబంధించి బిల్లురుబిన్, కిడ్నీలకు సంబంధించి క్రియాటిన్, గుండెకు సంబంధించి కొలెస్ట్రాల్, కాల్షియం, బీపీ, షుగర్ టెస్టులతోపాటు సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ లాంటి టెస్టులను కూడా చేయబోతున్నట్లు వివరించారు. టెస్ట్ రిపోర్ట్ లను వారికి మొబైల్ ద్వారా పంపిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు. సమావేశంలో వన్ మెడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్, వెల్దండ సీనియర్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచం మొత్తం మానవత్వం కోసం ఏకం కావాల్సిన అవసరం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా** ఇజ్రాయెల్ – పాలస్తీన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో అమాయక ప్రజలపై జరుగుతున్న హింసాత్మక దాడులను నిరసిస్తూ, ప్రజల ప్రాణాలు విలవిల్లాడుతున్న ఈ పరిస్థితుల్లో ప్రపంచం మొత్తం మానవత్వం కోసం ఏకం కావాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఖమ్మం పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన యువజన సంఘాలు ఒక తాటిపైకి వచ్చి సంఘీభావం తెలుపుతూ . పాలస్తియన్ సంఘీభావ కమిటీ ఒక మహా ర్యాలీని నిర్వహించనున్నాయి. బలుసు మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈ నెల 7వ తారీఖున ఖమ్మం నగరంలో ఘనంగా జరగనుంది. ర్యాలీకి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఖమ్మం బైపాస్ రోడ్ వద్ద కొత్త బస్టాండ్ సమీపంలో యువజన సంఘాల ప్రతినిధులు కరపత్రాలు పంపిణీ చేసి ప్రయాణికులకు ఈ ర్యాలీ ముఖ్యతను వివరించారు. ప్రజలు సానుకూలంగా స్పందించడమే కాకుండా, ర్యాలీలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పట్టణ యువజన సంఘాల ప్రతినిధులు ఒకే స్వరంతో పేర్కొన్నది: 'ఇది మతమో, దేశమో కాదు %-% మానవత్వం కోసం చేస్తున్న పోరాటం. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలి. మానవతా విలువల కోసం ఇది మన



బాధ్యత." కావున, ఖమ్మం పట్టణంలోని ప్రతి యువత, ప్రతి నాగరికుని ఈ మహా ర్యాలీలో పాల్గొని, ఒక శాంతికాముక సందేశాన్ని ప్రపంచానికి పంపాల్సిందిగా కోరుతున్నాం.

# ఆసరా పింఛన్ల గడువు పెంచండి:

### సమాచార హక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాసాల



**చండూరు,క్రైమ్ మిర్రర్ :** ఈనెల నుంచి నూతనంగా ముఖ ఆధారిత ప్రకారం ఆసరా పింఛన్లు ఇవ్వడం జరుగుతోందని కంటి సమస్య ఉన్నవారికి పింఛన్ గుర్తింపు నమోదు కావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇట్టి అంశాన్ని దృష్టిలో పెట్టుకొని పింఛన్ డబ్బులు అందించే ప్రక్రియ ఈనెల నాల్గవ తేదీ నాటికే ముగింపు చేయకుండా ఆసరా పింఛన్ల గడువు పెంచి రాష్ట్రవ్యాప్తంగా పింఛన్దారులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి కోరారు. ఆయన చండూరులో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఉన్నతాధికారుల ఆదేశానుసారంతో గ్రామాలలో అందించే ఆసరా పింఛన్లు రెండు శాతానికి మించి పంచాయతీ కార్యదర్శులు అతంటికేషన్ చేయడం లేదని దీంతో పలువురు పింఛన్దారులు కన్నీటి పర్యంతం చెందుతున్నారన్నారు.

# నిజాయితీ చాటుకున్న దేవరకొండ ఆర్టీసీ డ్రైవర్ ఫయాజుద్దీన్, కండక్టర్ అలివేలు మంగ..



**దేవరకొండ టౌన్ ఆగష్టు 04 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన హైదరాబాద్-దేవరకొండ రూట్లో నడుస్తున్న బస్సులో గుడిపల్లి మండలం కోదండపురం గ్రామానికి చెందిన ఘనపురం అనిల్ ఇంజాపూర్ నుంచి కొండమల్లేపల్లికి ప్రయాణిస్తూ 50 వేల రూపాయల విలువైన తన ల్యాప్టాప్ ను పోగొట్టుకున్నాడు. డ్రైవర్ ఫయాజుద్దీన్, కండక్టర్ అలివేలుమంగ గమనించి జాగ్రత్తగా భద్రపరిచి దేవరకొండ డిపో అధికారులకు అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విచారణ చేసి బాధితునికి ల్యాప్టాప్ అందజేసినట్లు సోమవారం తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహించిన సిబ్బందిని డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు అభినందించారు.

# నంచర్ల అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలోని ఒకటవ, రెండవ, మూడవ అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను, ముర్రుపాలకు సంబంధించిన పోషక విలువల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకటవ అంగన్వాడీ కేంద్రం టీచర్ కె .పద్మ, రెండవ అంగన్వాడీ కేంద్రం టీచర్ ఎడ్ల ఉమారాణి, మూడవ అంగన్వాడీ కేంద్రం టీచర్ ఎల్. అనిత, అంగన్వాడి ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, పాల్గొనడం జరిగింది.

# కావేరీ హాస్పిటల్ జగిత్యాలలో ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో "ఘనంగా" తల్లిపాల వారోత్సవాలు




**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జగిత్యాల పట్టణంలోని కావేరీ హాస్పిటల్ లో జగిత్యాల ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో తల్లిపాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలపడం జరిగింది. పుట్టిన ప్రతి బిడ్డకు ఒక గంట లోపు ముర్రుపాలు తాగించాలి అని, ఈ ముర్రు పాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బిడ్డకు అది " మొదటి టీకా" అనే పాలలో" కొలెస్ట్రామ్" అనే విటమిన్ ఉంటుందని, "లాక్టోస్" అని తీయని పదార్థం ఉంటుందని, బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డకు ప్రేమ అనుబంధం పెరుగుతుందని, ఆరోగ్యం మరియు తెలివితేటలు ఎక్కువగా ఉంటాయని, ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఏ ఇతర పదార్థాలు ఇవ్వరాదని, బిడ్డ కోరినన్నిసార్లు పాలు ఇవ్వాలని, తల్లి ఎప్పుడూ బిడ్డకు కూర్చుని బిడ్డకేసి చూస్తూ మాత్రమే పాలు ఇవ్వాలని తెలపడం జరిగింది. మరియు బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి. ఆరు నెలలు దాటిన తర్వాత అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే బాలామృతంతో పాటు ఇంటిలో తయారుచేసిన అన్నము ఉడికించి నెయ్యి వేసి తినిపించవలెనని, రెండు సంవత్సరంల వరకు బిడ్డకు తల్లిపాలు కొనసాగించవలెనని, తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. బిడ్డకు సరిపడా పాలు రావాలన్నా కూడా తల్లి మంచి ఆకుకూరలు, పోషకాలతో కూడినటువంటి కూరగాయలు, పప్పు, తృణధాన్యాలు, చిరుధాన్యాలు ఎక్కువ తీసుకుంటే బిడ్డకు సరిపడా పాలు వస్తాయని తెలపడం జరిగింది. తర్వాత మోతె గ్రామము లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణీ లకు, సీమంతం, పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది. బాలింతలకు, గర్భిణీలకు, తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత, గైనకాలజిస్ట్ డా,, మోర రోజా, పిల్లల వైద్య నిపుణులు డా,, మోర సుమన్ కుమార్, సూపర్వైజర్ లు రాజశ్రీ, కవిత, నిర్మల, స్వరూప, షైనీ, లావణ్య, భాగ్యలక్ష్మి,అంగన్వాడీ టీచర్స్ శారద,సుమలత, అంబాలిక, ఏఎన్ఎమ్ జయమ్మ,పంచాయతీ సెక్రటరీ కృష్ణచైతన్య,గర్భిణిలు తల్లులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీలో అవగాహన కార్యక్రమం...!




**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ లో అంగన్వాడీ టీచర్ హరిత మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలపరు.పుట్టిన ప్రతి బిడ్డకు ఒక గంట లోపు ముర్రుపాలు తాగించాలి అని, ఈ ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని మరియు బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి ఆరు నెలలు దాటిన తర్వాత అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తో పాటు ఇంటిలో తయారు చేసిన అన్నము ఉడికించి నెయ్యి వేసి తినిపించవలెనని రెండు సంవత్సరంల వరకు బిడ్డకు తల్లిపాలు కొనసాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విక్రమ్. ఆశ వర్కర్ వసంత. అయ్యా తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# సోనూ సూద్ చేతుల మీదుగా 'ఆల్ఫాలీట్' లాంచ్



'ఆల్ఫాలీట్' వేడుకలో సోనూ సూద్ తో కలిసి సందడి చేసిన మిస్ ఇండియా మానస



**హైదరాబాద్:** భారతదేశంలో అత్యంత పారదర్శకమైన, ల్యాబ్-పరీక్షించిన, అమెరికా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన హెల్త్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో 'ఆల్ఫాలీట్' బ్రాండ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. నగరంలోని ట్రైడెంట్ హోటల్‌లో జరిగిన ఈ గ్రాండ్ లాంచ్ వేడుకలో 'ఇండియన్ రియల్ హీరో' సోనూ సూద్ ముఖ్య అతిథిగా పాల్గొని, 'ఆల్ఫాలీట్' బ్రాండ్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనూసూద్ తో పాటు మిస్ ఇండియా మానస ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు Authentic - Exclusive - Performance " అనే నినాదంతో ప్రజల ముందుకు వచ్చిన ఆల్ఫాలీట్, ఆరోగ్యాన్ని ప్రోత్సహించే అత్యుత్తమ సప్లిమెంట్లను అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ.. "ఆల్ఫాలీట్ వంటి ఒక అద్భుతమైన బ్రాండ్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఫౌండర్లు సురేష్ శుక్లా, శ్రవణ్ ఘంటలకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ రోజుల్లో యువత ఫిట్‌నెస్‌పై ఎంతో శ్రద్ధ చూపుతోంది. అయితే, మార్కెట్లో కల్తీ సప్లిమెంట్ల బెడద కూడా అదే స్థాయిలో పెరిగింది. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయం. సరైన సప్లిమెంట్స్ తీసుకోకపోతే ఆరోగ్యానికి మేలు జరగకపోగా, తీవ్రమైన హాని కలిగే ప్రమాదం ఉంది. ఇలాంటి సమయంలో, పూర్తి పారదర్శకతతో, ల్యాబ్-టెస్టులు చేసి, అమెరికా ప్రమాణాలతో నాణ్యమైన ఉత్పత్తులను అందించాలనే ఆల్ఫాలీట్ సంకల్పం ప్రశంసనీయం. ఫిట్‌నెస్‌లో సప్లిమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి, కానీ సరైనవి ఎంచుకోవడం అంతకంటే ముఖ్యం. ఆల్ఫాలీట్ నాణ్యత విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ, వినియోగదారుల పట్ల వారికున్న బాధ్యతను తెలియజేస్తుంది. ఫిట్‌నెస్ ఔత్సాహికులు, యువత సరైన సమాచారంతో, నమ్మకమైన బ్రాండ్లను ఎంచుకోవాలి. ఆల్ఫాలీట్ ఆ నమ్మకాన్ని నిలబెడుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఈ బ్రాండ్ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని అన్నారు. భారత మార్కెట్‌లో నమ్మకాన్ని నింపడమే లక్ష్యం - సురేష్ శుక్లా, ఫౌండర్ సీఈఓ ఈ సందర్భంగా ఆల్ఫాలీట్ ఫౌండర్ %డ% సీఈఓ సురేష్ శుక్లా మాట్లాడుతూ, "భారతదేశ సప్లిమెంట్ మార్కెట్‌లో విశ్వసనీయత, పారదర్శకత కొరవడింది, ఈ లోటును పూడ్చేందుకే ఆల్ఫాలీట్‌ను స్థాపించాం. అమెరికాలో ఎంబీఏ పూర్తి చేసి, ఫిట్‌నెస్, బాడీబిల్డింగ్‌పై ఉన్న మక్కువతో, భారతీయ వినియోగదారులకు 100% అసలైన, క్యూఆర్-కోడ్ వెరిఫైడ్, యూఎస్ ప్రమాణాలతో కూడిన ల్యాబ్-టెస్టెడ్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో ఈ బ్రాండ్‌ను ప్రారంభించాం" అని వివరించారు. ఇది కేవలం వ్యాపారం కాదు, ఒక ఉద్యమం - శ్రవణ్ ఘంట , - కో-ఫౌండర్ ఆల్ఫాలీట్ కో-ఫౌండర్, సీఎఫ్ఓ శ్రవణ్ ఘంట మాట్లాడుతూ, "సురేష్ శుక్లా ఆలోచన, ఆశయం నచ్చి ఈ ప్రయాణంలో భాగస్వామి అయ్యాను. నాణ్యత విషయంలో రాజీలేని, సమాజ శ్రేయస్సును కాంక్షించే నమ్మకమైన బ్రాండ్‌ను నిర్మించడమే మా ధ్యేయం. ఆల్ఫాలీట్ కేవలం వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యానికి, సాధికారతకు పాటుపడే ఒక ఉద్యమం" అని పేర్కొన్నారు. పూర్తిగా ల్యాబ్ పరీక్షలు నిర్వహించిన తర్వాతే తమ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తాయని, నాణ్యతలో అమెరికా ప్రమాణాలను పాటిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది. పలువురు ఫిట్‌నెస్ నిపుణులు, హెల్త్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ లాంచ్ ఈవెంట్‌కు సంబంధించిన విశేషాలు సోషల్ మీడియాలో అనే హ్యాష్‌ట్యాగ్‌తో వైరల్ అవుతున్నాయి.

# గ్యాంగ్‌రేప్‌లో నిందితుడికి 25 ఏండ్ల జైలు

**బాధిత బాలికకు రూ.5లక్షల నష్టపరిహారం**

**హైదరాబాద్:** చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గ్యాంగ్‌రేప్ కేసులో ఏ2గా ఉన్న కమలాకర్ శివకుమార్ అలియాస్ శివ (19)కు 25 ఏండ్ల జైలుశిక్షతో పాటు రూ.5వేల జరిమానా విధిస్తూ నాంపల్లిలోని ప్రత్యేక పోక్సో కోర్టు జిల్లా జడ్జి అనిత సోమవారం తీర్పు వెల్లడించా రు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) రామ్‌రెడ్డి కథనం ప్రకారం.. ప్రధాన నిందితుడు బాలుడికి బాలికతో ఏర్పడిన పరిచయం..ప్రేమగా మారి.. ప్రేమిస్తున్నట్టు బాలికను ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతానికి తీసుకుని వెళ్లాడు. నిందితుడు(ఏ2), మరో నిందితులు శివతోపాటు మరో మైనర్ బాలుడు (ఏ3)లను ఓయూ క్యాంపస్‌లో బాలికను పట్టుకుని గ్యాంగ్‌రేప్ చేసినట్టు రుజువైంది. %ఏ1,ఏ3లుగా ఉన్న ఇద్దరు మైనర్ బాలలపై జువైనల్ (మైనర్ బాలుర) ప్రత్యేక కోర్టు మూడేండ్ల జైలు శిక్ష విధించింది. బాలికపై ఏ-2గా ఉన్న నిందితుడు (మేజర్) శివ లైంగిక దాడిలో కీలకపాత్ర పోషించినట్టు కోర్టు విచారణలో రుజువైంది. సికింద్రాబాద్‌లోని నామాలగుండు ప్రాంతంలో నివస్తున్న బాధిత బాలికపై ముగ్గురు నిందితులు పథకం ప్రకారం బలవంతంగా గ్యాంగ్‌రేప్‌కు పాల్పడినట్టు బాలిక ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం అధికారులు 2020లో కేసు నమోదు చేశారు. గ్యాంగ్‌రేప్ సమయంలో తీసిన వీడియో క్లిప్పింగ్‌ను వైరల్ చేస్తామని, తమకు డబ్బులు ఇవ్వాలని నిందితులు బాలికను బ్లాక్ మెయిల్ చేశారు. కొంత డబ్బు బాలిక చెల్లించినప్పటికీ నిందితులు సంతృప్తి చెందకుండా అదనందా డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేశారు. బాలికను మానసికంగా నిందితులు బాధిస్తుండడంతో ఒత్తిడిని తట్టుకోలేక పోలీసు లను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాలిక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన అధికారులు సాక్షాధారాలను సేకరించిన తర్వాత గోపాలపురం ఏసీపీ వెంకటరమణ సమక్షంలో కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. సుధీర్ఘ విచారణ చేపట్టిన ప్రత్యే పోక్సో కోర్టు సాక్షుల వాంగ్మూలాల్ని నమోదు చేసింది. నిందితుడు నేరం చేసినట్టు రుజువుకా వడంతో శివకు 25 ఏండ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. న్యాయ సహాయ అధికారిణి టి.కల్పన నేతృత్వలో బాధిత బాలిక వాంగ్మూలాన్ని కోర్టుకు సమర్పించడంలో సహకరించారు. సెషన్ హౌజ్ ఆఫీసర్ బి.అనుదీప్ ఆధ్వర్యంలో సాక్షులను కోర్టుకు సమర్పించేందుకు కానిస్టేబుళ్లు బి.తులసీదాస్, మహ్మద్ జుబేర్ కృషి చేశారు. బాధిత బాలికకు రూ.5లక్షల నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. జరిమానా చెల్లించని సమక్షంలో నిందితుడు అదనంగా 6 నెలలపాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని సూచించింది.



## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలో తల్లిపాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం రంగదామునిపల్లి లో సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలపరు.పుట్టిన ప్రతి బిడ్డకు ఒక గంట లోపు ముర్రుపాలు తాగించాలి అని, ఈ ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని మరియు బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి ఆరు నెలలు దాటిన తర్వాత అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తో పాటు ఇంటిలో తయారు చేసిన అన్నము ఉడికించి నెయ్యి వేసి తినిపించవలెనని రెండు సంవత్సరంల వరకు బిడ్డకు తల్లిపాలు కొనసాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్రవంతి.ఏ ఎన్ ఎం చిలుకమ్మ అంగన్వాడీ టీచర్లు రామదేవి రాజేశ్వరి. ఆశ వర్కర్ రామ తల్లులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఫ్రెండిప్ డే వేడుకలు:

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో సోమవారం రోజున స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు నెలలో మొదటి ఆదివారం రోజున నిర్వహించే" ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని" విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వతహాగా తయారుచేసిన ఫ్రెండ్షిప్ బ్యాండ్ స్నేహ బంధానికి గుర్తుగా ఒకరికొకరు కట్టుకొని తమ స్నేహం చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలుపుకున్నారు విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలను పాడి నృత్యాలు ప్రదర్శించారు.స్నేహం యొక్క గొప్పతనం గురించి చక్కగా ఉపన్యసించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో అత్యున్నతమైన బంధం స్నేహబంధమేనని స్నేహానికి కుల, జాతి, మత, వర్ణ భేదాలు, ధనికా పేద, ఆడ మగ బేధాభిప్రాయాలు లేనటువంటి కల్మషము లేని మనుషుల మనస్సుల కలయికని తెలియజేశారు. అదేవిధంగా ప్రపంచమంతా వసుదైక కుటుంబంగా స్నేహంగా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి అనిల్ కుమార్ రెడ్డి ,ఏవో మురళి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల పాల్గొన్నారు.





## తల్లిపాలే బిడ్డకు శ్రీ రామరక్ష

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం దేవి కొండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను,ముర్రుపాలకు సంబంధించిన పోషక విలువల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద, ఆయా స్రవంతి, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణి స్త్రీలు, బాలింతలు పాల్గొనడం జరిగింది.

## బాలుడిపై వీధికుక్కల దాడి

**కాపాడబోయిన నలుగురికి తీవ్ర గాయాలు**

**శంషాబాద్ రూరల్, ఆగస్టు 4:** శంషాబాద్ మండలం మదన్‌పల్లి గ్రామంలో సోమవారం వీధి కుక్కలు స్వైర విహారం చేయడంతో పాటు నలుగురిని తీవ్రంగా గాయపరిచాయి. వివరాలు.. మదన్‌పల్లి గ్రామంలో ఇంటిముందు ఆడుకుంటున్న ఓ బాలుడిపై దాదాపు పదికి పైగా వీధి కుక్కలు ఒక్కసారిగా దాడిచేశాయి. గమనించిన స్థానికులు కుక్కలను తరిమే ప్రయత్నం చేయగా.. వారిపై కూడా కుక్కలు దాడి చేయడంతో నలుగురికి చేతులు, కాళ్లలకు గాయాలయ్యాయి. బాలుడికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని దవాఖానకు తరలించారు.



# కస్తూర్భా... పల్లె చదువుకి పటిష్ట నిలయం





- **టీచర్లతోనే తల్లుల మాదిరి నిబద్ధత విద్యార్థుల్లో నూతన శక్తి యోగా, గేమ్స్, విలువల బోధనతో**
- **సుస్థిర జీవనశైలికి శిక్షణ**
- **అధికారులు పలుమార్లు పర్యటించి పాఠశాలను మెచ్చుకున్నారు ... ప్రిన్సిపల్ నాగసత్య**

**గార్లదిన్నె, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలలు వెనుకబడినవని అంటారు. కానీ గార్లదిన్నె లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చూస్తే ఆ మాటే వెనక్కి తీసుకుంటారు. కార్పొరేట్ మాదిరి గానూ కాదు కార్పొరేట్ కి మార్గదర్శకంగా నిలిచే విధంగా విద్యాబోధన, నైతికత, వ్యక్తిత్వ వికాసం, అన్నింటిలోనూ ముందుంటు ప్రభుత్వం చేపట్టిన చదువే మార్గం అనే తత్వానికి జీవం పోస్తుంది. గార్లదిన్నె మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పేరు వినగానే ఇప్పుడు విద్యా రంగంలో విశ్వాసం కలుగుతుంది. ఆరవ తరగతినుండి ఇంటర్ వరకూ 280 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. కానీ ఇది కేవలం చదువుకునే స్థలం కాదు పూర్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే కేంద్రంగా మారింది. ఉదయం వ్యాయామం, యోగా, సృజనాత్మక తరగతులు సాయంత్రం ఆటలు, పోటీలు ఈ పాఠశాలలో చదువుతో పాటు శరీర సౌష్టవం, మనోధైర్యం, ఆచరణ పరంగా విలువలు నేర్పుతున్నారు. పదో తరగతి విద్యార్థినులు గత ఏడాది 85 శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాలలో సాగుతున్న నాణ్యతను నిగూఢంగా తెలుపుతోంది. ఉపాధ్యాయులంతా విద్యార్థులకు తల్లుల్లా, తోబుట్టువుల్లా మారి బోధన అందిస్తున్నారు. ప్రిన్సిపాల్ నాగ సత్య పర్యవేక్షణలో ప్రతి విద్యార్థిని నిష్ణాతురాలిగా తీర్చిదిద్దబడుతోంది. భోజనంలో ప్రభుత్వం సూచించిన మెనూను సమర్ధవంతంగా అమలు చేస్తూ, మూడు పూటలా రుచికరమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందిస్తున్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా ఎదిగేలా టీచర్లు కట్టుబాటుగా పని చేస్తున్నారు అన్ని ఆమె తెలిపారు. ఇంత శ్రమను చూసిన విద్యాశాఖ, రెవెన్యూ, పోలీస్, ఐసీడీఎస్ అధికారులు పాఠశాలను పర్యటించి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ఆదర్శంగా నిలుస్తోంది అని మెచ్చుకున్నారు.





## ఎమ్మెల్యే, కార్పొరేటర్ సార్లు..
## మా మొర ఆలకించండి..!!

**ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బి.యన్.రెడ్డి డివిజన్ సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ వెస్ట్ రోడ్ నెంబర్ 4లో వర్షం వస్తే చాలు రెండు రోజులు నీళ్లు అలానే నిల్వ ఉంటున్నాయనీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల వర్షాలు పడ్డ సందర్భంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ రోడ్డు నిర్మాణం చేయాలని పలుమార్లు అధికారులకు, రాజకీయ నాయకులకు చెప్పిన ఫలితం శూన్యం అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోడ్డులో నీళ్లు నిలవడం వల్ల దోమల బెడద విపరీతంగా ఉందని, దాదాపు రెండు నెలలుగా ఈ కాలనీలో ఫాగింగ్ చేయించలేదన్నారు. అందువల్ల దోమ కాటుకు గురై జ్వరాలు వస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి ఈ కాలనీకి నూతన సిసి రోడ్డు అందించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కాలనీలో



ఫాగింగ్ చేయించి దోమల నుంచి కాపాడాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఈ అంశాల్లో ప్రజాప్రతినిధులు స్పందించి తమ సమస్యలు పరిష్కారం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తమ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి తమ ప్రాణాలను కాపాడాలని వారు కోరుతున్నారు.

# సృష్టి కేసులో మరో డాక్టర్ అరెస్ట్..!

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో ఇప్పటికే డాక్టర్ నమ్రతతో పాటు 12మందిని పోలీసులు అరెస్ట్ చేయగా సోమవారం డాక్టర్ విద్యుల్లత ను శంషాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. తనపై కేసు ఉన్నప్పటికీ విదేశాలకు వెళ్లే ప్రయత్నం చేస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విద్యుల్లతను సీఐఎస్ఎఫ్ సిబ్బంది అరెస్ట్ చేశారు. ఇప్పటికే విద్యుల్లతపై లుకౌట్ నోటీసులు ఇచ్చామని పోలీసులు తెలిపారు. విద్యుల్లతపై గోపాలపురం పీఎస్‌లో రెండు కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పర్మిషన్లు కూడా విద్యుల్లత పేరుమీదనే తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు డాక్టర్ నమ్రత, డాక్టర్ విద్యుల్లత ఇద్దరూ కలిసి హైదరాబాద్‌లో ఐవీఫ్, సరోగసీ పేరిట అమాయక ప్రజలను మోసం చేసి లక్షలు లక్షలు గుంజారంటూ పోలీ సులు పేర్కొన్నారు. మరోవైపు సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు గోపాలపురం పోలీ సులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు సృష్టి సెంటర్ ఇచ్చిన మెడికల్ రిపోర్టులు, వారికి డబ్బులు కట్టిన రసీదులు, ఇతర ఆధారాలు తీసుకుని వచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత ఒకరి దగ్గర రూ.44లక్షలు, సరోగసీ పేరుతో హార్మోన్ ఇంజక్షన్లు ఇచ్చి విశాఖకు పిలిచి అక్కడ స్పెర్మ్ తీసుకుని రూ.18లక్షలు తీసుకున్నారని ఒకరు, ఎన్నారైల నుంచి రూ.25లక్షలు, హైదరాబాద్‌కు చెందిన వారి దగ్గర నుంచి రూ.50లక్ష లు తీసుకున్నట్లుగా బాధితులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు నమ్రత, డా.విద్యుల్లత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖ,కళ్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిలపై వేర్వేరుగా కేసు నమోదు చేశారు.

# రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడుతున్నరు..

ఎల్బీనగర్, ఆగస్టు 4 : సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడుతూ భవనాల అసెస్‌మెంట్‌లో అవకతవకలు చేస్తున్నారని, తాను విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బిల్ కలెక్టర్ శ్రీశైలం యాదవ్ సోమవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను ప్రజావాణిలో కలిసి ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ కి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్న తీరును, ప్రస్తుతం కమర్షియల్‌గా సాగుతున్న హోటళ్లు, హాస్టళ్లు, ఫంక్షన్ హాళ్లకు రెసిడెన్షియల్‌గా ట్యాక్స్‌లు వేస్తున్న తీరును ఉదాహరణలతో వివరించారు. తాను జీహెచ్ఎంసీ ఆదాయాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తుంటే తనపై అధికారులు కించ పరుస్తూ దాకెట్లు మారుస్తూ వేధించారని, అందుకే స్వచ్ఛంద పదవీ విరమణ కోరారని తెలిపారు. తాను తెలిపిన భవనాల వివరాలు తెలుసుకుంటే అసలు వాస్తవం తెలుస్తుందని ఆయన జోనల్ కమిషనర్‌కు వివరించారు. జోనల్ కమిషనర్ తనకు మద్దతుగా నిలిచారని, విధులను చేసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉండవని హామీ ఇచ్చినట్లు శ్రీశైలం యాదవ్ తెలిపారు. శ్రీశైలం యాదవ్ ఇచ్చిన సమాచారంతో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సరూర్ నగర్‌సర్కిల్ ఉప కమిషనర్‌తో పాటుగా సంబంధిత అధికారులను వివరణ అడగటంతో పాటుగా కమర్షియల్ భవనాలకు రెసిడెన్షియల్ ట్యాక్స్‌లు వేయడం ఏమిటంటూ ప్రశ్నించినట్లు సమాచారం.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది:రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఆగస్ట్ 4, 2025:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్ పేట వార్డు పరిధిలోని వినాయక్ నగర్, షేక్ పేట లలో 1 కోటి 5 లక్షల 30 వేల రూపాయలతో, యూసఫ్ గూడ సర్కిల్ లో 1 కోటి 11 లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు సీసీ రోడ్లు, విడిసీసీ(వాక్యూమ్ డీవాటరేటెడ్ సిమెంట్ కాంక్రీట్) రోడ్లు, వినాయక నగర్ పార్క్ పునరుద్ధరణ పనులకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి , మేయర్ గద్వాల విజయలక్ష్మి లు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. నగరంలో మౌలిక సదుపాయాల పెంపు పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు

**మేయర్ గద్వాల శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ...**

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాలు




పెంపొందించేందుకు అనేక అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిందన్నారు. జీహెచ్ఎంసీ కార్పొరేటర్ లు తమ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఉంటే సంబంధిత ప్రతిపాదనలతో ఇంచార్జీ మంత్రి దృష్టికి గానీ, తన దృష్టికి గానీ తీసుకువస్తే పనులను మంజూరు చేస్తామని మేయర్ తెలిపారు. దేశంలోనే గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని జూబ్లీ హిల్స్ నియోజకవర్గాన్ని అత్యుత్తమ నగరంగా, నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ప్రజా ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలనీ మేయర్ కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసి కమిషనర్ శ్రీ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి దాసరి హరి చందన, స్థానిక కార్పొరేటర్ లు, డిప్యూటీ కమిషనర్ లు ,కాలనీ పెద్దలు, మహిళా సంఘాలు సభ్యులు, యువత పాల్గొన్నారు.

# ఈ నెల 5న మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ



**మహేశ్వరం.:** మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ %గా=% కన్వెన్షన్ లోని కొత్త రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమంలో ఈ నెల 05-08- 2025 రోజున ఉదయం 10 :00 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, ఐటీశాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు పంపిణీ చేస్తారని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి గారు KLR తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ సందర్భంగా KLR మాట్లాడుతూ... గత 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పుట్టిన పిల్లల పేర్లు సైతం నమోదు చేసేందుకు గత గులాబీ ప్రభుత్వం వెనకాడిందన్నారు. ఆడపిల్లలు పుట్టినింటి నుంచి మెట్టినింటికి వెళ్లినా రేషన్ కార్డులు అప్ డేట్ చేయకపోవటం వల్ల ఉచిత బియ్యం అందక పేదలు ఇబ్బందులు పడ్డారని కిచ్చెన్న గుర్తు చేశారు.దబాలాపూర్ మండలానికి 8వేల 547, కందుకూర్ 63, మహేశ్వరం మండలానికి 3 వేల 309 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లు మినహా దాదాపు 12 వేల కొత్త కార్డులు మంజూరు అయ్యాయి.అలాగే అత్తారింటికి వచ్చిన మహిళలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదు, అప్ డేట్ అయిన రేషన్ కార్డుల మొత్తం బాలాపూర్ మండలంలో 1353, కందుకూర్ లో 114, మహేశ్వరం మండలంలో 297 మంది పాత రేషన్ కార్డులు ఉన్నాయి. అన్నారు.. మంత్రి శ్రీధర్ బాబు గారు పంపిణీ చేసిన తర్వాత ఇందిరమ్మ కమిటీ సభ్యులు... రేషన్ కార్డుల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ సహా ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడవాడానా ప్రజలకు అవగాహన కల్పించాలని కిచ్చెన్నగారు కోరారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరినీ మంత్రి శ్రీధర్ బాబు సభకు తీసుకురావాలని ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ నేతలకు సూచించారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు రాకపోతే... అప్ డేట్ కాకున్నా... తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ నిరంతర ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని కేఎల్ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి గారు మరియు టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి గారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుగుల సత్యనారాయణ డైరెక్టర్ లిగోవర్ధన్ రెడ్డి బాలగోని జంగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, జాంగిర్,ఖంమ్, మనోహర్, మన్న రవి,భాను ప్రసాద్, భాస్కర్, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

